క్లుప్తంగా

చర్య తీసుకోవాలి

ములుగు: నియోజకవర్గంలో పంచాయతీరాజ్, ఆర్అండ్బీ, ఐటీడీఏ రోడ్ల నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్లపై సంబంధిత శాఖల అధికారులు చర్య తీసుకోవాలని ఎమ్మెల్యే ధనసరి సీతక్క శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఒక్కో కాంట్రాక్టర్ ఐదు నుంచి ఆరు పనులను దక్కించుకొని ఏ పనిని సక్రమంగా చేపట్టడం లేదని అన్నారు. మరో నెల రోజుల్లో వర్షాకాలం వస్తుందని అప్పటి వరకు పనులు పూర్తి కాకపోతే ఆయా ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని అన్నారు. పెండింగ్లో ఉన్న పనులు పూర్తి చేసి నూతన పనులను ప్రారంభించేలా కలెక్టర్ తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

నష్టపరిహారం అందించాలని ధర్నా

వెంకటాపురం(ఎం): అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం వెంటనే పరిహారం అందించాలని కోరుతూ మండల కేంద్రంలోని తాళ్లపాడులో అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు శనివారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ మంజులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ప్రతాప్ రెడ్డి, సాంబయ్య, నరసింహారావు, కృష్ణ, రమ, భారతక్క, విజయ, కుమారస్వామి, నవీన్, నర్సయ్య, రాజేందర్ పాల్గొన్నారు.

పరామర్శ



ములుగు రూరల్(గోవిందరావుపేట): గోవిందరావుపేట మండలం సోమలగడ్డకు చెందిన యార్లగడ్డ వంశీ ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్ శనివారం పరామర్శించారు. స్నేహితుడి కుటుంబానికి తోటి మిత్రులు సేకరించిన రూ.30వేలను ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి స్నేహితులు గుండెబోయిన అనిల్యాదవ్, గోపగాని రాజుగౌడ్, మహేందర్ పాల్గొన్నారు.


మహాముత్తారం: మండలంలోని ములుగుపల్లి గ్రామానికి చెందిన పురుశోత్తం రాజబాపు రోడ్డుప్రమాదంలో ఇటీవల తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో బాధితుడిని పెద్దపల్లి జెడ్పీచైర్మన్ పుట్ట మధు శనివారం పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సర్పంచ్ దూలం మల్లయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజు తదితరులు ఉన్నారు.

మావోయిస్టులకు సహకరించొద్దు



పలిమెల: గ్రామస్తులు మావోయిస్టులకు సహకరించొద్దని ఎస్సై అరుణ్కుమార్ అన్నారు. మండలంలోని మోదేడులో శనివారం ఎస్సై ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు నాలుగు బృందాలుగా ఏర్పడి గ్రామంలోని ప్రతీ ఇంటిని తనిఖీ చేశారు. అనంతరం గ్రామ కూడలిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మావోయిస్టు కార్యక్రమాలకు ఆకర్షితులు కాకుండా వారి దుశ్చర్యలను ఖండించాలన్నారు. ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే మావోయిస్టులకు ఎవరూ సహకరించరాదని సూచించారు. మావోయిస్టు కదలికలపై పోలీసులకు సమాచారం అందించాలని, అనుమానితులు, నూతన వ్యక్తులకు ఆశ్రయం కల్పించరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్, స్పెషల్ పార్టీ పోలీసులు ఉన్నారు.

చెక్కుల అందజేత



మల్హర్: మండలంలోని తాడిచర్ల గ్రామానికి చెందిన నాంపల్లి పద్మకు రూ.22 వేలు, దుర్గమ్మకు రూ.20వేలు సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. కాగా జెడ్పీ చైర్పర్సన్ శ్రీహర్షిణి రాకేష్ లబ్ధిదారులకు శనివారం అందజేశారు.

కమిటీ ఎన్నిక

మల్హర్: మండలంలోని కొయ్యూరు గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ కమిటీని బీసీ నాయకుల ఆధ్వర్యంలో శనివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా సిద్ది లింగమూర్తి, గౌరవ సలహాదారుడిగా యాదండ్ల రామన్న, ముఖ్య సలహాదారులుగా కట్కూరి ప్రకాష్రావు, బొంతల రాజు, అధ్యక్షుడిగా విజయగిరి సమ్మయ్య, ఉపాధ్యక్షులుగా ఆకుల సదానందం, ఓదెల బ్రహ్మచారి, ప్రధాన కార్యదర్శిగా చల్ల కుమారస్వామి, కోశాధికారిగా అక్కనవేన సుమన్, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



ఎస్ఎస్ తాడ్వాయి: సమావేశంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు



వాజేడులో..



వెంకటాపురం(కె)లో..



కమలాపురం ఆర్ఎంసీ పాఠశాల ఆవరణలో క్రీడా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఎస్ఎస్తాడ్వాయి: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని జెడ్పీ వైస్ చైర్పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. శనివారం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో సీఎం కప్-2023 క్రీడల కార్యక్రమంలో భాగంగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్. ఫుట్ బాల్ క్రీడల నిర్వహణపై ప్రజాప్రతినిధులు, అధికారులు, పీఈటీలు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 15 నుంచి 17 వరకు సీఎం కప్ క్రీడలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ క్రీడల్లో పాల్గొనేందుకు అసక్తి గల పురుషులు, మహిళ క్రీడాకారులు ఈనెల 12 వతేదీన మండల పరిషత్ కార్యాలయంలో టీం పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. తాడ్వాయిలో గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఈక్రీడలను నిర్వహించనున్నట్లు తెలిపారు. టీం పేర్ల నమోదు కోసం 90520 62230, 89852 34815 నంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొంది వాణిశ్రీ, తహసీల్దార్ శ్రీనివాస్, డీఎంహెచ్ఓ, మండల ప్రత్యేకాధికారి అల్లెం అప్పయ్య, ఎంపీడీఓ సత్యాంజనేయప్రసాద్, ఎంపీఓ శ్రీధర్, గడ్డం లక్ష్మీనారాయణ, వనతి తదితరులు పాల్గొన్నారు.

వాజేడు: యువత క్రీడల్లో పాల్గొనాలని మండల ప్రత్యేకాధికారి సర్దార్ సింగ్, ఎంపీపీ శ్యామల శారద అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో సీఎం కప్ 2023 కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పలు తీర్మానాలను చేశారు. ఈ నెల 15 నుంచి 17 వరకు 5 విభాగాల్లో పోటీలు ఉంటాయన్నారు. ఖోఖో, కబడ్డీ, ఫుట్ బాల్, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ తల్లడి పుష్పలత, తహసీల్దార్ సయ్యద్ సర్వర్, ఎంపీడీఓ విజయ, ఎంఈఓ వెంకటేశ్వర్లు, ఎంపీఓ శ్రీకాంత్ నాయుడు ఉన్నారు.

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ చెరుకూరి సతీష్ కుమార్ అధ్యక్షతన తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే సీఎం కప్ 2023 నిర్వహణపై సర్పంచ్లు, మండల అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. క్రీడలను మండల కేంద్రంలోని కాఫెడ్ క్రీడా మైదానంలో నిర్వహించాలని తీర్మానించారు. తహసీల్దార్ అంటి నాగరాజు, ఎంపీడీఓ అడ్డూరి బాబు, తదితరులు ఉన్నారు.

మంగపేట: మండలంలోని కమలాపురం ఆర్ఎంసీ పాఠశాల ఆవరణలో ఈనెల 15 నుంచి 17 వరకు చీఫ్ మినిస్టర్ కప్ 2023 మండల స్థాయి ఆటల పోటీలను నిర్వహించనున్నట్లు మండల స్పెషలాఫీసర్ తుల రవి అన్నారు. మండల స్థాయి క్రీడా పోటీల నిర్వహణపై ఎంపీడీఓ కార్యాలయంలో మండల స్థాయి అధికారుల ప్రత్యేక సమావేశం శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా మండల స్పెషలాఫీసర్ మాట్లాడుతూ.. 15 సంవత్సరాల నుంచి 36 సంవత్సరాల వయసు ఉన్న మహిళలు, పురుషులు క్రీడా పోటీలలో పాల్గొన వచ్చన్నారు. అనంతరం క్రీడా పోటీలను నిర్వహించే ఆర్ఎంసీ పాఠశాల ఆవరణలోని క్రీడా స్థలాన్ని అధికారులు పరిశీలించారు. సమావేశంలో ఎంపీఓ శ్రీనివాస్, డిప్యూటి తహసిల్దార్ మల్లేశ్వర్రావు, ఎస్సై ఎస్కే తాహెర్బాబా, కమలాపురం హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ శంకర్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



రాంపూర్లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రాము

ములుగు రూరల్(గోవిందరావుపేట): ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పస్రా సర్పంచ్ ముద్దబోయిన రాము అన్నారు. ఈ మేరకు శనివారం పస్రా పంచాయితీ పరిధి రాంపూర్లో ఐకెపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించాలని అన్నారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఎంపీటీసీ సభ్యురాలు స్వరూప, నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

నిరుద్యోగ సభకు తరలిరావాలి



మాట్లాడుతున్న బొల్లు దేవేందర్

ఎస్ఎస్తాడ్వాయి: ఈనెల 8న హైదరాబాద్లోని సరూర్నగర్లో నిర్వహించనున్న నిరుద్యోగ సభను తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తలు, ప్రజాప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ హాజరయ్యే ఈసభకు నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ పులి సంపత్, జిల్లా సీనియర్ నాయకులు అరెం లచ్చుపటేల్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ముజఫర్హుస్సేన్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పాక సాంబయ్య, సర్పంచులు ఇర్ప సునీల్, కల్యాణి, నరసింహాస్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ లాలయ్య, జిల్లా సీనియర్ నాయకుడు తండాల శ్రీనివాస్, డైరెక్టర్లు మల్లయ్య, సిద్దరెడ్డి, లింగయ్య, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు భూషబోయిన రవికుమార్, యూత్ మండల అధ్యక్షుడు సతీష్కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జేపీఎస్లను రెగ్యులరైజ్ చేయాలి



మాట్లాడుతున్న గొల్లపల్లి రాజేందర్గౌడ్

ములుగు: గ్రామపంచాయతీల అభివృద్ధికి సమయపాలన లేకుండా కష్టపడుతున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని కాంగ్రెస్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ పక్కన చేపడుతున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల తొమ్మిదో రోజు సమ్మె కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ తరుపున మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామంచాయతీలకు అవార్డులు, రివార్డులు రావడానికి మూలకారణం అయిన కార్యదర్శులను ప్రభుత్వం విస్మరించడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండీ చాంద్పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి శంకరయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మట్టెవాడ తిరుపతి. అంకుష్, ఎండీ అజ్జు, తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తత అవసరం



వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

వాజేడు: వ్యాధులపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని వైద్యాధికారి మహేందర్ అన్నారు. మండల పరిధిలోని కొంగాల గ్రామంలో వైద్యాధికారి ఆధ్వర్యంలో శనివారం రెండో రోజు జ్వరాలపై సర్వే కొనసాగించారు. జ్వరంతో బాధపడుతున్న వారిని పరీక్షించి మందులు అందజేశారు.

తల్లిదండ్రులపై ప్రేమ చూపించాలి



మాట్లాడుతున్న సీడీపీఓ అవంతిక

టేకుమట్ల: ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులపై ప్రేమను చూపించాలని సీడీపీఓ అవంతిక అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ అనిత ఆధ్వర్యంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన వయో వృద్ధుల సంక్షేమం-చట్టాల అమలుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి, రంగారావు, ఎంపీఓ సురేష్, ఏపీఓ మాధవి, ఏపీఎం రమేష్, వివిధ గ్రామాల సర్పంచ్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఆదివాసీ హక్కులను అమలు చేయండి



కమిటీ సభ్యులతో లక్ష్మీనారాయణ

ఏటూరునాగారం: ఏజెన్సీలో ఆదివాసీ హక్కులను పటిష్టంగా అమలు చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి(తుడుందెబ్బ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిద్దబోయిన లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం 11 కులాలకు అదనంగా ఎస్టీ జాబితాలో చేర్చాలని చేపడుతున్న చర్యలు విరమించుకోవాలని అన్నారు. జీఓ నం 3ను అమలు చేయాలి డిమాండ్ చేశారు. అనంతరం తడుందెబ్బ అడహక్ కమిటీని ప్రకటించారు. జిల్లా ఇన్చార్జ్గా ఎట్టి ప్రకాష్, ఏటూరునాగారం మండల కన్వీనర్గా మడప రాజేష్, కో కన్వీనర్గా మడవి భీం, కమిటీ సభ్యులుగా అట్టం భిక్షపతి, నరేష్, అనిల్, దేవయ్య, ఉంగయ్యలతో పాటు మరో 15 మందిని ఎన్నుకున్నారు.

వాల్పోస్టర్ ఆవిష్కరణ



కాళేశ్వరం: పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

కాటారం: కాళేశ్వరంలో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో నిర్మించితలపెట్టిన అన్నదానసత్రం భూమి పూజ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ను శనివారం మండల కేంద్రంలో మున్నూరుకాపు సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజీవ్ మాట్లాడుతూ.. ఈ నెల 14న భూమి పూజ మహోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. పవిత్ర కాళేశ్వర ముక్తీశ్వర పుణ్యక్షేత్రంలో నిత్య అన్నదానం కొనసాగించాలనే లక్ష్యంతో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో అన్నదాన సత్రం భవన నిర్మాణం చేపడుతన్నట్లు పేర్కొన్నారు. కులసంఘం నాయకులు, కులస్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తోట కోటేశ్వర్, సర్పంచ్ తోట రాధమ్మ, ఎంపీటీసీ తోట జనార్దన్, జిల్లా అధ్యక్షుడు మహేశ్, ట్రస్టు సభ్యుడు మహేందర్, రాజు, అడువాల లక్ష్మణ్, అడువాల మొగిలి, పసుల రాంచంద్రం, రాజబాబు, రాజయ్య, వెంకటస్వామి, దేవేందర్, రమేశ్, రాజేందర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో శ్రీకాళేశ్వరముక్తీశ్వరంలో నిర్మించనున్న అన్నదానసత్రం భూమి పూజ వాల్ పోస్టర్ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజీవ్ మాట్లాడుతూ.. ఈనెల 14న ఉదయం 11.15గంటలకు సత్రం భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్ల నుంచి కులబాంధవులు తరలిరావాలని కోరారు. అలాగే మహదేవపూర్లో సర్పంచ్ శ్రీపతిబాపు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో వాల్పోస్టర్ ఆవిష్కరించారు.

బాధిత కార్మికులకు చెక్కుల పంపిణీ



ములుగు రూరల్: చెక్కు అందజేస్తున్న బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్



వెంకటాపురం(ఎం): లక్ష్మీదేవిపేటలో..

ములుగు రూరల్: మండలంలోని అబ్బాపూర్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి శంకరయ్య ఇటీవల తాటి చెట్టు పైనుంచి పడి గాయాలపాలయ్యాడు. దీంతో టాడి కార్పొరేషన్ నుంచి మంజూరైన రూ.15ల చెక్కును బాధితుడికి బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి లక్ష్మణ్, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రవిగౌడ్ ఆధ్వర్యంలో శనివారం అందజేశారు. ఈ సందర్భంగా రవిగౌడ్ మాట్లాడుతూ.. కల్లుగీతా కార్మికులు ప్రమాదాలకు గురి కాకుండా సెఫ్టి మోకులను అందించాలని అన్నారు. టాడి కార్పొరేషన్ అందిస్తున్న ప్రమాద బీమా డబ్బులను సహజ మరణానికి వర్తింపచేయాలని అన్నారు. తక్షణ సాయం 15 వేలను రూ.30 వేలకు పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ సుధీర్ కుమార్, నాయకులు శ్రీహరిగౌడ్, శంకరయ్య, మొగిలి, రవిగౌడ్, సమ్మయ్య, జనార్దన్, సదానందం పాల్గొన్నారు.

వెంకటాపురం (ఎం): మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన కొండ శివప్రసాద్ తాటిచెట్టు ఇటీవల ప్రమాదవశాత్తు కిందపడి గాయాలపాలయ్యాడు. దీంతో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టాడి కార్పొరేషన్కు దరఖాస్తు చేయగా, రూ.15 వేల విలువ గల చెక్కు మంజూరైంది. కాగా ఆ చెక్కును బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణరావు, ఎక్సైజ్ సీఐ సుదీర్ కుమార్, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ చేతుల మీదుగా బాధితునికి శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో జైగౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిండ్ల సంపత్ గౌడ్, సంఘం నాయకులు పున్నం గౌడ్, దొమ్మటి సదయ్య గౌడ్, గుండెబోయిన శ్రీహరి, సురేందర్, కొండ నారాయణ,అంతటి మొగిలి తదితరులు పాల్గొన్నారు.

‘ఉపాధి’ని సద్వినియోగం చేసుకోవాలి



పలిమెల: అవగాహన కల్పిస్తున్న అధికారులు



మల్హర్: కూలీలతో మాట్లాడుతున్న హరీష్

పలిమెల: ప్రతి ఒక్కరూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కురుసం బుచ్చక్క కోరారు. శనివారం మండలంలోని నీలంపల్లిలో ఉపాధిహామీ పనులపై మండల ప్రత్యేకాధికారి సుధీర్కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..వలసల నివారణకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉపాధి పనులు గ్రామాల్లో మరింత ఆధాయాన్ని పెంచుతుందన్నారు. వేసవిలో వ్యవసాయ పనులు తగ్గడంతో కూలీలు ఖాళీగా ఉంటారని, కావున ఉపాధి పనులు చేయడం వల్ల అధనపు ఆధాయాన్ని పెంచుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రకాష్రెడ్డి, ఏపీఓ సునీత, తదితరులు ఉన్నారు.

ఉపాధిహామీ పనుల పరిశీలన

మల్హర్: మండలంలోని అన్సాన్పల్లి, నాచారం గ్రామంలో చేపడుతున్న ఉపాధిహామీ పనులను ఏపీఓ గరి హరీష్ శనివారం పరిశీలించారు. కూలీలు చేపడుతున్న కందకాలు, చెరువు కూడిక తీత పనులను సందర్శించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఆర్థిక సంవత్సరంలో రోజు కూలి రూ.257 ఉండగా ప్రస్తుతం రూ.272కు పెంచడం జరిగిందన్నారు. నిర్ణయించిన కొలతల ప్రకారం పని చేస్తే రూ.272 ఖాతాలో పడుతుందని పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా 2,982 మంది కూలీలు పనికి హాజరవుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రేగా శేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్స్ ధరావత్ దేవేందర్, బానోత్ కిరణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజలు సంతోషంగా ఉండాలి



పూజలు నిర్వహిస్తున్న సత్యనారాయణరావు

చిట్యాల: గ్రామ దేవతలైన భూలక్ష్మీ, మహాలక్ష్మీ దేవతల దీవెనలతో ప్రజలు సంతోషంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని జడల్పేట, గాంధీనగర్ గ్రామాల్లో భూలక్ష్మీ, మహాలక్ష్మీ బొడ్రాయి విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవాల్లో ఆయన పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను నిర్వాహక కమిటీ సభ్యులు శాలువా కప్పి సన్మానం చేశారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, నాయకులు కక్రు ప్రతాప్రెడ్డి, గుడి రాజిరెడ్డి, బానోత్ శ్రీనివాస్ నాయక్, ఆనందం, రవి, అంకుస్, తిరుమలేశ్ తదితరులు ఉన్నారు.

వ్యాసరచన పోటీల్లో విద్యార్థినుల ప్రతిభ

చిట్యాల: ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ప్రైవేటు డిగ్రీ కళాశాల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో మండల కేంద్రంలోని సువిద్య డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు కళాశాల డైరెక్టర్ కందికొండ రాజు శనివారం తెలిపారు. భారత రాజ్యాంగం దాని విశిష్టతపై హనమకొండలో జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. కళాశాల నుంచి ఐదుగురు విద్యార్థులు పాల్గొనగా ఫైనల్ ఇయర్ విద్యార్థిని గాజుల సింధు ప్రథమ బహుమతి సాధించగా, ద్వితీయ బహుమతి దివ్య సాధించినట్లు తెలిపారు. వరంగల్ కుడా చైర్మన్ సుందర్రాజ్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ముఖ్య అతిథుల చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జ్ నోముల వేణు, అధ్యాపక బృందం లోకేందర్ రెడ్డి, సాంబయ్య, సంతోష్, ప్రీతం, రమేష్, స్వాతి, మమతా, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో హద్దురాళ్ల తొలగింపు

కాటారం: కాటారం మండలం పోతుల్వాయి శివారులోని సర్వే నంబర్ 234లో ఏర్పాటు చేసిన హద్దురాళ్లను కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ జివాకర్రెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు శనివారం తొలగించారు. 2.30 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్లాట్లుగా విభజించి విక్రయిస్తుండటంతో స్వాధీనపర్చుకున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ప్రభుత్వ భూమిలో కట్టడాలు చేపడితే చర్యలు తప్పవని తహసీల్దార్ హెచ్చరించారు. ఆర్ఐ వెంకన్న, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.